సమస్యలు పరిష్కరించా.. ఆశీర్వదించండి

గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

- సీఎం కేసీఆర్ వచ్చాకే తండాల్లో వెలుగులు
- గంగిరెద్దులు వస్తున్నాయి.. జాగ్రత్త!
- పదేండ్ల ప్రజాప్రస్థానం యాత్రలో ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట,సెప్టెంబర్ 30 : పదేండ్లలో నియోజకవర్గంలో చాలా సమస్యలను పరిష్కరించా.. మిగిలిన వాటిని తెలుసుకునేందుకు ఈ యాత్ర చేపట్టానని.. ప్రజలను నుంచి వచ్చే వినతులను దశలవారీగా తీర్చుతానని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం పదేండ్లప్రస్థానం యాత్ర మండలంలో చివరిరోజు సాగింది. లక్ష్మానాయక్‌తండాలో మధ్యాహ్నం జరిగిన యాత్ర సాయంత్రం గొరిట, చివరగా రాత్రి చేగుంటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మంగళహారతులు, బోనాలు, బతుకమ్మలతో మహిళలు పలికారు. ఈ సందర్భంగా గ్రామాలు పటాకుల మోతలతో దద్దరిల్లాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పదేండ్లుగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, సాగునీరు లాంటివి కల్పించామన్నారు. కేఎల్ఐ ద్వారా నాలుగు మండలాలకు నీళ్లు తీసుకొచ్చానని, పాలమూరు ప్రాజెక్టు ద్వారా 48 వేల ఎకరాలకు సాగునీరు అందుంతున్నదన్నారు. తనట్రస్ట్ ద్వారా సామూహిక వివాహాలు, యువతకు విద్యా, ఉపాధి అవకాశాలు, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. గతంలో గిరిజన తండాలు గ్రామాలకు దూరంగా, అభివృద్ధికి నోచుకోక దీనావస్థలో ఉండేవని, వారి కల ప్రత్యేక జీపీలను ఏర్పాటు చేసి, తండాల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. తండాలకు బీటీ, సీసీ రోడ్లు, ఎల్ఈడీ లైట్లు, స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజలను పట్టించుకోలేదని, నేడు ఎన్నికల రాగానే గంగిరెద్దులలా వస్తున్నారన్నారు. వారి హయాంలో చేసిన పనులపై నిలిదీయాలని, వారి మాటలు నమ్మితే గోస పడతామని సూచించారు. మళ్లీ రాష్ట్రంలో వచ్చేది సీఎం కేసీఆర్ సర్కారేనన్నారు. తాను రాజకీయాలకు డబ్బు, అధికారం కోసం రాలేదని, కేవలం సేవ కోసం వచ్చానని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ నేత బైకని శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 30 : సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలో శనివారం కోడుపర్తికి చెందిన యువకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పోతిరెడ్డిపల్లిలో ఎమ్మెల్యేను కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ ఖండువా కప్పి వారికి స్వాగతం పలికారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న ప్రజారంజక పాలన, ఎమ్మెల్యే మర్రి చేస్తున్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా చేరుతున్నామని ప్రకటించారు. పార్టీలో చేరిన వారిలో మల్లయ్య, శేఖర్, లక్ష్మణ్‌చారి, రామాచారి, విక్రమ్, తదితరులు ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రతగా ఉంచాలి

శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

బిజినపల్లి, సెప్టెంబర్ 30 : మండలంలోని పాలెంలో వేంకటేశ్వర ఆర్ట్స్‌ఆండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. 17 రోజులు గా విద్యార్థులు స్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ముగింపు కార్యక్రమంలో కళాశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తను, వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యారాణి అధ్యాపకులు సుష్మ, శివ, స్వప్న పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ కోయల్‌కర్ అమృత కుమారి తండ్రి కోయల్‌కర్ అశోక్ కుమార్ మరియు మరొకరు, నివాసం: ఇం.నం. 12-1-106/1, ఆసిఫ్‌నగర్, హుమాయూన్ నగర్, హైదరాబాద్ వారు TD-కమ్-కొత్త పట్టాపాస్‌బుక్స్ కలిగి, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం, కర్కల్‌పహాడ్ గ్రామం పద్దగల సర్వే నం. 17/24/AA, ఎ.1-24 గుంటలలో విస్తీర్ణం ఎ.0.33 గుంటల విస్తీర్ణం, సర్వే నం. 17/24/U, ఎ.1-24 గుంటలలో ఎ. 0-33 గుంటల విస్తీర్ణం, సర్వే నం. 17/24/E/A, ఎ.1-00 గుంటలలో ఎ.0-33 గుంటల విస్తీర్ణం మొత్తం ఎ.2-19 గుంటల వ్యవసాయ భూమి కొనుగోలు చేయుటకు సంబంధించి. సదరు ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: నల్‌రాజ్ మరియు రామ్‌చందర్‌కు చెందిన భూమి, దక్షిణం: 40 అడుగుల రోడ్ చెల్లంపల్లి నుండి కర్కల్‌పహాడ్, తూర్పు: సరూప మరియు శ్రీనుకు చెందిన భూమి, పడమర: 20' వెడల్పు రోడ్డు.
షెడ్యూల్ ఆస్తిపై ఏవిధమైన క్లెయిమ్ లేదా ఏదైనా హక్కు, టైటిల్, స్వాధీనత కలిగిన ఎవరైనా ఈ నోటీసు సాధారణ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా మద్దతు డాక్యుమెంట్ల యొక్క అటెస్టెడ్ జిరాక్స్ కాపీలతోపాటు మాకు వ్రాతపూర్వకంగా తెలుపవలెను. నిర్ణీత కాలంలోగా ఎట్టి క్లెయిమ్‌లు అందనట్లయితే, మా క్లయింట్లు ఎట్టి క్లెయిమ్‌లు లేవని భావిస్తూ సేల్ ప్రొసీడింగ్స్ ప్రకారం వ్యవహారం పూర్తి చేస్తారు. మా క్లయింట్ మరియు వారి అమ్మకందార్ల మధ్య కాంట్రాక్టులో సమయమే ప్రధానమైనందున ఈ నోటీసులో తెలిపిన కాలం తరువాత అందిన క్లెయిమ్‌లు పరిశీలించబడవు.
తేది: 30-09-2023
ప్రదేశం: హైదరాబాద్
సం/- రొయ్యల తిరుపతయ్య, అడ్వకేట్
2-71/2, 2వ అంతస్తు, భావన బిల్డింగ్, చైతన్యపురి, DSNR, హైదరాబాద్-60
సెల్: 8074656005

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ గోసిబట్ల కృష్ణాజీ తండ్రి గోసిబట్ల హుసైన్‌జీ, వయసు సుమారు 71 సంవత్సరాలు, వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి, నివాసం: ఇం.నం. 42, ఇంజినీర్స్ కాలనీ, చింతల్‌కుంట చెక్‌పోస్ట్ దగ్గర, ఎల్.బి.నగర్, హైదరాబాద్-74 వారు TD-కమ్-కొత్త పట్టాపాస్‌బుక్స్ కలిగి, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం, వాసుదేవపూర్ గ్రామం పద్దగల సర్వే నం. 77/AA/3/AA, ఎ.0-2700 విస్తీర్ణం, సర్వే నం. 77/A/3/1, ఎ.0-0100 గుంటల విస్తీర్ణం మొత్తం ఎ.0-28 గుంటల భూమి కొనుగోలు చేయుటకు సంబంధించి. సదరు ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: కర్కల్‌పహాడ్ గ్రామ శివారు మరియు సర్వే నం.12 భూమి, దక్షిణం: సర్వే నం.78లోని భూమి, తూర్పు: బి. మహేశ్ భూమి, పడమర: సక్రు భూమి.
షెడ్యూల్ ఆస్తిపై ఏవిధమైన క్లెయిమ్ లేదా ఏదైనా హక్కు, టైటిల్, స్వాధీనత కలిగిన ఎవరైనా ఈ నోటీసు సాధారణ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా మద్దతు డాక్యుమెంట్ల యొక్క అటెస్టెడ్ జిరాక్స్ కాపీలతోపాటు మాకు వ్రాతపూర్వకంగా తెలుపవలెను. నిర్ణీత కాలంలోగా ఎట్టి క్లెయిమ్‌లు అందనట్లయితే, మా క్లయింట్లు ఎట్టి క్లెయిమ్‌లు లేవని భావిస్తూ సేల్ ప్రొసీడింగ్స్ ప్రకారం వ్యవహారం పూర్తి చేస్తారు. మా క్లయింట్ మరియు వారి అమ్మకందార్ల మధ్య కాంట్రాక్టులో సమయమే ప్రధానమైనందున ఈ నోటీసులో తెలిపిన కాలం తరువాత అందిన క్లెయిమ్‌లు పరిశీలించబడవు.
తేది: 30-09-2023
ప్రదేశం: హైదరాబాద్
సం/- రొయ్యల తిరుపతయ్య, అడ్వకేట్
2-71/2, 2వ అంతస్తు, భావన బిల్డింగ్, చైతన్యపురి, DSNR, హైదరాబాద్-60
సెల్: 8074656005

ఓటు వజ్రాయుధం

■ అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : ఒక నిజాయితీ నాయకుడిని ఎన్నుకునేందుకు మనకు రాజ్యాంగం కల్పించిన ఓటు వజ్రాయుధమని అదనపు ఎస్పీ రామేశ్వర్ అన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఓటు వినియోగంపై ఏర్పాటు చేసిన ఈవీఎం యంత్రాల అవగాహన కేంద్రాన్ని శనివారం అదనపు ఎస్పీ సందర్శించారు. ఈవీఎంలతో ఓటును ఏ విధంగా వినియోగించుకోవాలని, యంత్రం పనితీరును పరిశీలించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఓటరుకు మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కన్నారు. ఓటు వినియోగం, వాటి విలువలను తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. బ్యాలెట్ పేపర్ నుంచి ఈవీఎం యంత్రాలతో ఓటు వేసేందుకు సౌకర్యాలు కల్పించారన్నారు.

ఈవీఎం అవగాహన కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

కందనూలు, సెప్టెంబర్ 30 : మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా జిల్లా కేంద్రంలో అక్టోబర్ 29న నిర్వహించనున్న టాలెంట్ టెస్టుకు సంబంధించి స్టడీ మెటీరియల్ మేరాజ్ మసీదులో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్తపై నేటి తరానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 29యాసీన్ ప్లాజాలో పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

శనైశ్చరస్వామికి తైలాభిషేకాలు

బిజినపల్లి, సెప్టెంబర్ 30 : మండలంలోని వడ్డెమాన్‌లో శనైశ్చరస్వామికి శనివారం భక్తులు తీరు తైలాభిషేకాలను నిర్వహించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా రాష్ట్ర నలుమూల నుంచి వందలాదిగా భక్తులు ఆలయానికి తెల్లవారుజామునే చేరుకున్నారు. అనంతరం స్వామికి నల్లటి వస్త్రాలు, జిల్లేడుపూలు నువ్వులు, నువ్వులనూనెతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వనాథశాస్త్రి, శాంతకుమార్ భక్తులు ఉన్నారు

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : క్రీడల్లో జిల్లా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా శనివారం మైనార్టీ గురుకుల విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతిభచాటి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ సుంకన్న అభినందించారు. విద్యార్థులు అన్ని ఆటల్లో రాణించేందుకు కృషి చేసిన పీఈటీ షఫీఅహ్మద్‌ను సన్మానించారు.

మూఢ నమ్మకాలను పారదోలాలి

◆ జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ◆ రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌కు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా సైన్స్ అధికారి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 : రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీలకు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో స్థానిక జాతీయోన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానవజాతి మనుగడకోసం శాస్త్ర సాంకేతిక రంగాలను ఉపయోగించుకోవాలని, వాతావరణంలో వచ్చిన మార్పులకనుగుణంగా ఆహార నియమాలను పాటించాలని, మూఢనమ్మకాలను పారద్రోలడంలో తమవంతు పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో మండల స్థాయిలో ఎంపికైన జట్లు పాల్గొన్నాయని, 'ఆహారభద్రత' అనే అంశంపై ప్రదర్శన ఇచ్చిన జెడ్పీహెచ్ఎస్ నాగర్‌కర్నూల్ జట్టు మొదటిస్థానంలో నిలిచిందన్నారు. 'సమాజంలో మూఢ నమ్మకాలు' అంశంపై ప్రదర్శన ఇచ్చిన కేజీబీవీ కోడేరు రెండో స్థానంలో నిలిచిందని డీఎస్‌వో తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రవి, న్యాయ నిర్ణేతలు చాంద్‌పాషా, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు అక్టోబర్ చివరి వారంలో నిర్వహిస్తారని, గెలుపొందిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఫోన్ ద్వారా అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339

WANTED

★సెక్యూరిటీ గార్డ్స్: 2 సం॥ల నుండి 3 సం॥ కనీస అనుభవము, వయస్సు: 20 సం॥ల నుండి 45 సం॥లు, 10th పాస్/ ఫెయిల్, ఎత్తు: 5'6'', 8 గం॥ల డ్యూటీ, జీతం: 11,300/- నుండి 13,500/-. పాలమూరు యూనివర్సిటీ దగ్గర మహబూబ్‌నగర్ టౌన్, గద్వాల్ & కొల్లాపూర్ నందు పనిచేయుటకు కావలెను. ఫోన్: 9392382899, 9989121888.
NT-310389

★వంట మాస్టర్స్ & హెల్పర్స్ కావలెను. పాలమూరు యూనివర్సిటీ దగ్గర మహబూబ్‌నగర్ టౌన్, గద్వాల్ & కొల్లాపూర్ నందు పనిచేయుటకు కావలెను. Ph: 9392382899, 9989121888.
NT-310388

PLOT FOR SALE

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

WANTED REPORTERS

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794